హైదరాబాదు ఎడిషన్ HYDERABAD EDITION

304804

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

# ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం * హైదరాబాదు బుధవారం 23-7-1975

THE ANDHRAPATRIKA Regd, H/HD-231

సంపుటం: 62 సంచిక: 112 పుటలు: 4 వెల: 25 పైసలు

దైవదర్శనం

అనన్యైవ దైవ రహస్యాలు తెలుసుకోకుండా రోజు దైవ పూజ చేస్తే ఫలితం లేకపోగా, మానినరోజున కీడు కలుగుతుంది. దైవాన్ని పొందినవారెందరో వారి ప్రియుమ్యులకు చెప్పిన అనేకదైవరహస్యాలు 'దైవదర్శిని' పుస్తకంలో ఉన్నాయి. అవి తెలుసుకునివిూ భక్తిశ్రమకు తగ్గ ఫలితం పొందండి. మూర్తి రచన, ధర రూ 10, పోస్టేజి రూ 2 — దేశసేవ ఏలూరు—2, ఆంధ్రక్ర్రాన్స్ విూకో పుస్తకం వి.పి. పోస్టులో పంపబడును.

నలుపుగల మన్నికైన

బేతంచర్ల పాలిష్ బండలు

(POLISHED SLABS)

మా వద్ద సరసమైన ధరలకు లభించును.

బేతంచర్ల స్లాబ్ పాలిషింగ్ ఇండస్ట్రీస్,

బేతంచర్ల పోస్టు, కర్నూలు జిల్లా.

ఫోన్:— ఆఫీసు: 35, నివాసం: 44

# అత్యవసరపరిస్థితిప్రకటనకు 136-33ఓట్లతో రాజ్యసభ ఆమోదం

## లక్ష్మీకాంతమ్మ కృష్ణకాంత్ మోహన్ ధారియా ప్రతిఘటన: ఎ. డి. ఎం. కె., సి. పి. ఐ. సమర్థన

**న్యూఢిల్లీ, జులై 22: అత్యవసరపరిస్థితి ప్రకటనను రాజ్యసభ నేడు ఆమోదించింది. ప్రకటనకు అనుకూలంగా 136 ఓట్లు, ప్రతికూలంగా 33 ఓట్లు వచ్చాయి. రాజ్యసభలో 2 రోజులపాటు ఈ సందర్భంగా చర్చ జరిగింది. లోక్ సభలో అత్యవసరపరిస్థితి ప్రకటన తీర్మానంపై రేపు ఓటింగు జరుగుతుంది.**

**అత్యవసరపరిస్థితి ప్రకటనను ప్రతిఘటించిన పార్లమెంటు సభ్యులలో శ్రీమతి లక్ష్మీకాంతమ్మ, శ్రీ మోహన్ ధారియా, శ్రీ కృష్ణకాంత్ ప్రభృతులున్నారు.**

రాజ్యసభలో అత్యవసర పరిస్థితి ప్రకటనను కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కృష్ణకాంత్ వ్యతిరేకించారు. శ్రీ కృష్ణకాంత్‌పై ఇంతకు ముందే కాంగ్రెస్‌పార్టీ క్రమశిక్షణ చర్యను తీసుకోడానికి నిర్ణయించింది. లోక్‌సభలో అత్యవసర పరిస్థితి ప్రకటనను రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ తిరీట్ చౌధురి ప్రతిఘటించారు.

శ్రీయుతులు మహావీర్ త్యాగి (పా.కాం.) విన్ జి. గోరే (సోషలిస్టు), ఉమాశంకర్ జోషి (ఇం) డి. ఎల్. సేన్‌గుప్తా (ఇం) కె. ఎం. గౌడా (ఇం) కె. ఎన్. ధులూస్ (పీ.డబ్ల్యు.పి.) ప్రభృతులు కూడా అత్యవసర పరిస్థితి ప్రకటనను ప్రతిఘటించారు. సమర్థించినవారిలో సర్వశ్రీ అంజాద్ అలీ, ఆర్. కె. మిశ్రా, కల్యనాద్ రాయ్, శ్రీమతి లీలా దామోదర మేనన్, కె. కృష్ణస్వామి (అన్నా డి. ఎం.కె) ప్రభృతులు ఉన్నారు.

తీర్మానంపై జరిగిన చర్చకు దేశీయాంగ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సమాధానం ఇచ్చినమీదట సభ దానిని ఆమోదించింది.

అత్యవసర పరిస్థితి ప్రకటనను శ్రీ మోహన్ ధారియా, శ్రీమతి లక్ష్మీకాంతమ్మ ప్రతిఘటించారు. వీరిద్దరూ ఈమధ్యనే కాంగ్రెస్ పార్టీనించి సస్పెండ్ చేయబడినారు. వీరుగాక శ్రీయుతులు హెచ్ ఎం. పటేల్ (బి. ఎల్. డి.) రాందేవ్ సింగ్ (సోషలిస్టు) షమీం అహ్మద్ షమీం (ఇం) తిరీట్ చౌధురి (ఆర్. ఎస్. పి.) సిబ్బన్ లాల్ సక్సేనా (ఇం) పి. జి. మావ్‌లంకర్ (ఇం) కుమారి మణిబెన్ పటేల్ ప్రభృతులు కూడా అత్యవసర పరిస్థితి ప్రకటనను వ్యతిరేకించారు. సమర్థించిన వారిలో సర్వశ్రీ ఏ ఆర్. డాస్ మున్షీ, శశిభూషన్, శంకర్ దయాల్‌సింగ్, దర్బారాసింగ్, సత్‌పాల్ కపూర్ నాథూరాం, మిర్డా, ఎం. వి. కృష్ణప్ప, ఆర్ ఎస్. పాండే, ఎం. పి. దాగా, నయ్యుద్ అహ్మద్ ఆగా, పై. సి. మండల్, జమీలుర్ రెహమాన్, ఆర్. సి. విటల్, ఆర్. జి. రెడ్డి, డా హెచ్ సి ఆస్టిన్, డా. ఎన్. ఎన్. కైలాస్ (అంతా కాంగ్రెస్‌వారే) శ్రీ ఫ్రాంక్ ఆంథోనీ (ఇం), శ్రీ జి. విశ్వనాథన్ (అన్నా డి.ఎం.కె.), శ్రీ మహమ్మద్ కోయా (ముస్లింలీగ్), శ్రీమతి పార్వతి కృష్ణన్ (సి.పి.ఐ.) ప్రభృతులు వున్నారు.

విజ్ఞప్తి చేశారు. పత్రికలపై సెన్సార్‌షిప్ విధించడాన్ని కూడా ప్రధాని గట్టిగా సమర్థించారు.

ప్రధాని తమ ప్రసంగంలో కాంగ్రెస్ ప్రతిపక్షాలు నాలుగు సంవత్సరాలుగా చేస్తున్న విపరీతపు ఆరోపణలను, విమర్శలనూ భరిస్తూ వచ్చిందని ప్రతిపక్షాలు తాము ఎంతదూరం వెళ్లచ్చో తెలుసుకుంటాయనే కాంగ్రెస్ ఇంతకాలం భావిస్తూ వున్నదని చెప్పారు. చివరికి ప్రతిపక్షాలు కాంగ్రెస్‌నేగాక దేశాన్నే నాశనంచేసే పరిస్థితికి వచ్చాయని, ఈ పరిస్థితినే కొనసాగిస్తే అవలు ప్రతిపక్షాలు కూడా నామరూపాలు లేకుండా పోయేవని ఆమె అన్నారు.

భయంవల్ల తాము పని చేశామన్న ప్రతిపక్షాల ఆరోపణను ప్రధాని ఖండించారు. "నాలో ఎన్నయినా లోపాలు వుండవచ్చు. కానీ భయం అన్నది నాకు ఎన్నడూలేదు. నేనేపని చేసినా స్థిమితంగానే చేస్తాను" అన్నారు.

స్థిమితంగా అన్ని విషయాలు ఆలోచించినమీదటే అత్యవసర పరిస్థితిని కూడా ప్రకటించడం జరిగిందని, చాలా బాధతో ఈ నిర్ణయాన్ని తీసుకున్నామని ఆమె చెప్పారు.

ప్రధాని తమ ఉపన్యాసంలో జనసంఘం, ఆర్. ఎస్. ఎస్. లను నిశితంగా విమర్శించారు. ఈ సంస్థలు ప్రచారం చేయని అసత్యం లేదన్నారు. ఇప్పుడు అత్యవసర పరిస్థితి ప్రకటించిన తరువాతనేగాక, నాలుగు సంవత్సరాలుగా ఈసంస్థలు ఈవిధంగా అసత్యప్రచారాన్ని సాగిస్తూనే వున్నాయని ఆమె అన్నారు. ఇవాళ కూడా 'ఫలానా వారెవ్వరో గృహ నిర్బంధంలో వున్నారు. ఫలానావారు నిరాహారదీక్ష జరుపుతున్నారు. ఫలానావారు చనిపోయారు అనే వదంతులు వ్యాపిస్తూనే వున్నాయని ఆమె అన్నారు.

కేరళ శాసనసభ (గడువు పొడిగింపు) బిల్లుకు రాజ్యసభ నేడు ఆమోదం తెలిపింది. ఈ బిల్లు ప్రకారం కేరళ శాసన సభ గడువు మరో 6 నెలలపాటు పొడిగించబడుతుంది.

వాస్తవం అత్యవసర పరిస్థితి వున్నందువల్ల మరో 6 నెలలు శాసనసభ గడువును పొడిగించవలసిన అవసరం ఏర్పడినదని ఈ బిల్లు తీసుకురావడానికి ఇచ్చిన కారణాలలో వివరించబడింది.

పార్లమెంటు సమావేశాలకు ముందు జరిగిన కాంగ్రెస్ కార్యవర్గం మీటింగులో భవిష్యత్ కార్యక్రమాన్ని గురించి సీనియర్ సహచరులతో చర్చిస్తున్న ప్రధాని శ్రీమతి గాంధి.

## అధికారానికి అడ్డదారి లేదు: బ్రహ్మానందరెడ్డి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జులై 22: 'అధికారానికి అడ్డదారిలేదు. ప్రజాస్వామ్యంలో ఆటలు నిబంధనల ప్రకారమే ఆడాలి' అని దేశీయాంగమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అన్నారు.

అత్యవసర పరిస్థితి ప్రకటన ఆమోదానికై నిన్న రాజ్యసభలో తాము ప్రతిపాదించిన తీర్మానంపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి 'ఇవాళ పార్టీ పెట్టి రేపే అధికారంలోకి రావాలంటే అది కుదరదు' అన్నారు.

'అధికారానికి రావడానికి ఆశించేముందు కష్ట పడి పనిచేయాలి. కార్యక్రమాలను గురించి ప్రజలకు నచ్చచెప్పాలి. అధికార పార్టీని పదభ్రష్టం చేసేందుకు ప్రజల సహకారాన్ని అర్థించే హక్కు ప్రతిపక్షాలకు వుంది. 1967 లో ప్రజలు వీరితో అనేక రాష్ట్రాల్లో సహకరించారు. అయితే ప్రతిపక్షాలు తమ అంతరంగిక వైవిధ్యాలవల్ల శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, జిల్లా కాంగ్రెస్ సంఘాల అధ్యక్షులు. పంచాయతీ సమితుల అధ్యక్షులు. తమ మిగుల భూములను, కొలతల్లో, ప్రభుత్వానికి అప్పగించవలసిందిగా నేడిక్కడ జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం విజ్ఞప్తి చేసింది.

సమావేశానంతరం, ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు విలేకరులతో మాట్లాడుతూ. భూసంస్కరణల అమలుకు శీఘ్ర చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు తెల్పారు,

భూసంస్కరణల చట్టం అమలవల్ల, రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల మిగులు భూమి అందుబాటులోకి వస్తుందని, ఆశిస్తున్నట్లు ఆయన తెల్పారు.

భూసంస్కరణల అమలుకు ఏర్పడిన ట్రిబ్యునళ్ల, వెలకు 60 వేల ప్రకటనలకు సంబంధించిన అర్జీల పరిశీలన పూర్తి చేస్తున్నట్లు, ముఖ్యమంత్రి చెప్పారు.

భూముల వివరాలు గురించి తప్పుడు సమాచారం అందజేసినవారిపై తీవ్ర చర్యలు గైకొనడం జరుగుతుందని శ్రీ వెంగళరావు హెచ్చరించారు.

మంత్రులు రాజధానిలో వున్నప్పుడు, వివిధ కార్యాలయాలకు పోజరు కావలసిందిగా ఆదేశించినట్లు ఆయన చెప్పారు.

పబ్లిక్‌వర్క్స్‌శాఖను రెండుగా విభజించడానికి మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించినట్లు శ్రీ వెంగళరావు వెల్లడించారు. నీటిపారుదల, విద్యుత్ ఒక కార్యదర్శి ఆజమాయిషీలో వుంటాయి. రోడ్లు, భవనాలు, ఇతర విభాగాలు మరో కార్యదర్శి ఆజమాయిషీ చేస్తారు.

గోదావరీజలాల పంపిణీ వివాదం చర్చల ద్వారా పరిష్కారంకాగలదని తాము ఆశిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెల్పారు. ఆగస్టు మొదటివారంలో తాను ఈసందర్భంగా మహారాష్ట్ర కర్నాటక మంత్రులతో చర్చిలవనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వారిని ఇక్కడకు ఆహ్వానించడంగాని, లేదా తామే అక్కడకు వెళ్లగాని సంప్రతింపులు జరపగలమని ముఖ్యమంత్రి అన్నారు. పరస్పర సంప్రతింపుల ద్వారా ఈసమస్య పరిష్కార మవుతుందనే నమ్మకం తమకు వున్నదని ఆయన వివరించారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్. బి. చవాన్ కూడా ఇదే అభిప్రాయంలో వున్నట్లు శ్రీ వెంగళరావు వెల్లడించారు.

ఈ సందర్భంగా, వివరాలు తయారు చేసేందుకు, అధికారులు ఈ నెల 26 న ఢిల్లీ వెడుతున్నారని ముఖ్యమంత్రి చెప్పారు

దేశంలోని ప్రత్తి నిల్వల విక్రయం విషయంలో కేంద్ర ప్రభుత్వంకూడా కలగజేసుకున్నట్లు చేసేందుకు, ఇటీవల ఢిల్లీలో జరిగిన ప్రత్తి ఉత్పత్తిచేసే రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో కృషి జరిగిందని శ్రీ వెంగళరావు తెలియజేశారు.

లెవీ చక్కెర ధరను సంవత్సర మధ్యలో తగ్గించడం వల్ల, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు నష్టం కాదని, తాము కేంద్ర ప్రభుత్వానికి స్పష్టం చేసినట్లు ముఖ్యమంత్రి తెల్పారు.

ఈ విషయం ప్రధాన మంత్రి దృష్టికి కూడా తెచ్చినట్లు ఆయన తెలియజేశారు. సూపర్ ధర్మల్ కేంద్రం విషయంకూడా ప్రధానమంత్రితో మాట్లాడామని ఆయన అన్నారు.

రాష్ట్రంలో గ్రామీణబుణభారం విపరీతంగా మాంటోరియం త్వరలో ప్రకటించబడుతుందని, ప్రత్యామ్నాయ పరపతి కల్పన గురించి ప్రభుత్వం పరిశీలిస్తోందని శ్రీ వెంగళరావు చెప్పారు.

### నాగాలాండ్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపు

నాగాలాండ్‌లో రాష్ట్రపతి పాలనను మరొక ఆరునెలలు పొడిగించే బిల్లును రాజ్యసభ ఆమోదించింది.

బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ దేశీయాంగమంత్రి నాగాలాండ్‌లో పరిస్థితి మెరుగవుతున్నదనీ, ఇదిలా కొనసాగితే, రాష్ట్ర అభివృద్ధికి అవకాశాలు బాగా అధికం కాగలవనీ అన్నారు. నాగ విద్రోహులు అధికసంఖ్యలో లొంగిపోతున్నారని, బలవంతంగా విధుల నమాళ్ళు, మనుషులు ఎత్తుకు పోబడటాలూ కూడ అరికట్టబడ్డాయనీ ఆయన అన్నారు.

### వైద్యశాఖ డైరెక్టరుగా శ్రీ మాధుర్ నియామకం

హైదరాబాద్, జులై 22: వైద్యశాఖ డైరెక్టర్ డాక్టర్ ఎన్. ఆర్. వి. స్వామి ఆరోగ్య పురపాలక శాఖల సంయుక్త కార్యదర్శిగా నియమింపబడ్డారు. గాంధి జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్. ఎన్. మాథుర్ వైద్యశాఖ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు నేడు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## ఉస్మానియా బికామ్. పరీక్షా ఫలితాలు

2, 4 పేజీలలో

## 1975-76 లో రాష్ట్ర అభివృద్ధి పథకాలకు ఆరుసూత్రాల పథకం క్రింద రు. 18 కోట్లు కేటాయింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 22: రాష్ట్ర ప్రణాళిక, అభివృద్ధి మండలి నేడిక్కడ సచివాలయంలో ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షతన సమావేశమై 6 సూత్రాల పథకం క్రింద 1975—76 సంవత్సరానికి కేటాయించిన రూ. 18 కోట్లకు ఎంపిక చేయవలసిన పథకాలను గురించి సమీక్ష చేశారు.

గత ఏడాది రూ. 18 కోట్ల పథకాల్లో, ప్రణాళికా సంఘం రూ. 17.27 కోట్ల పథకాలను మాత్రమే ఆమోదించింది. అందులో మిగిలిన రూ. 73 లక్షలను 1975—76 పథకాలలో కలిపారు. ఈ మొత్తాన్ని తెలంగాణా, రాయలసీమ, కోస్తా ఆంధ్రలకు 5: 3 : 2 దామాషాలలో కేటాయింప పెడుతుంది.

మొత్తం రూ. 18.73 కోట్లలో విద్యకు, పరిశ్రమలకు 25 శాతం కేటాయిస్తారు. మిగిలిన జిల్లాలకు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేటాయింప బడుతుంది.

తెలంగాణా కేటాయింపులు రు.9 కోట్లలో రూ. 2.25 కోట్లు ప్రాంతీయ ప్రణాళికకు కేటాయించారు. కాకతీయ విశ్వ విద్యాలయానికి గత ఏడాది, ఈ ఏడాది కలిపి రూ. 40 లక్షలు కేటాయింప బడుతుంది. రు. 205 లక్షలు పారిశ్రామిక పథకాలకు కేటాయిస్తారు.

రాయలసీమకు కేటాయించిన రూ. 128 లక్షల్లో రూ. 5 లక్షలు పోస్ట్ గ్రాడ్యుయేట్ కేంద్రానికి యివ్వబడుతుంది.

కోస్తా ఆంధ్రకు కేటాయించిన రూ.96లక్షల్లో రూ.20 లక్షలు గుంటూరులోని పోస్ట్ గ్రాడ్యుయేట్ కేంద్రానికి ఇస్తారు. రూ. 76 లక్షలు పరిశ్రమల అభివృద్ధికి వినియోగిస్తారు. యివన్నీ విద్య, పరిశ్రమలకు కేటాయింపబడిన 25 శాతం నుండి వ్యయ పరచబడుతుంది.

మిగిలిన 75శాతంలో తెలంగాణాకు రు. 6.75 కోట్లు, రాయలసీమకు రూ. 3.86 కోట్లు, కోస్తా ఆంధ్రకు రూ. 2.89 కోట్లు కేటాయించబడుతుంది.

మొత్తం నిధులలో చిన్న నీటి వనరులకు రూ. 4.5 కోట్లు, గ్రామీణ విద్యుదీకరణకు రూ. 3. 18 కోట్లు, గ్రామీణ మంచి నీటి సరఫరాకు రూ. 1.37 కోట్లు, రక్షిత మంచినీటి పథకాలకు రూ. 80 లక్షలు, సాంఘిక, మహిళ, హరిజన సంక్షేమానికి రూ. 1.6 కోట్లు, పశుగణాభివృద్ధికి రూ. 72 లక్షలు, లఘుపరిశ్రమలకు రూ. 65 లక్షలు కేటాయించబడుతుంది.

జంటనగరాలకు రూ. 180 లక్షలు కేటాయించబడింది. ఇందులో పార్కులకు రూ. 25 లక్షలు, మార్కెట్లకు రూ.20 లక్షలు, రోడ్లకు రూ. 20 లక్షలు, మురుగు పారుదలకు రూ. 20 లక్షలు, మురికివాడల నిర్మూనకు రూ. 65 లక్షలు, మిగిలి పోయిన పనులు పూర్తిచేసేందుకు రూ. 30 లక్షలు, నిర్వహణ వ్యయంక్రింద రూ. 10 లక్షలు కేటాయించారు.

### 28నుండి శాసనసభ సమావేశం

హైదరాబాద్, జులై 22: రాజ్యాంగ సవరణ బిల్లును ధృవీకరించేందుకుగాను, రాష్ట్ర శాసన సభ సమావేశం జులై 28 నుండి మూడురోజులపాటు జరపడానికి నేడిక్కడ జరిగిన మంత్రివర్గ అత్యవసర సమావేశంలో నిర్ణయించారు. సమావేశానంతరం ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఈ విషయం విలేకరులకు తెలియజేశారు.

### జాతీయోద్యమంలో పాల్గొన్న సిబ్బందికి సూపర్ యాన్యుయేషన్ పింఛను

న్యూఢిల్లీ, జులై 22: జాతీయోద్యమంలో పాల్గొని, వయోపరిమితి సడలింపును ఉపయోగించుకుని 1951 డిసెంబర్ 31న తేదీ లోపల ప్రభుత్వ సర్వీసులో చేరిన సిబ్బందికి సూపర్ యాన్యుయేషన్ పింఛను లభించగలదని నేడొక అధికార ప్రకటన తెలిపింది.

ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నేడు ఒక నిర్ణయాన్ని తీసుకున్నట్లు ఈ ప్రకటన తెలిపింది.

### పూర్తిస్వేచ్ఛ ఇకపై వుండదు: ప్రధాని స్పష్టీకరణ

పూర్వం లోజలలా పరిపూర్ణ స్వాతంత్ర్యం రాయకీయపరమైన స్వేచ్ఛ ఇకపై వుండబోదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు పార్లమెంటు ఉభయ సభలలోనూ స్పష్టం చేశారు.

అత్యవసర పరిస్థితి ప్రకటన బాధాకరమైన నిర్ణయమే అయినప్పటికీ చాలా అవసరం అయినందువల్ల ఆ నిర్ణయాన్ని తీసుకోవలసి వచ్చిందని ఆమె చెప్పారు.

దేశంలో అభివృద్ధి సాధించడానికి, క్రమశిక్షణను ఆత్మ నిగ్రహాన్నీ పెంపొందించడానికి ఈఅవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా ఆమె

## మెదక్ జిల్లా గ్రామీణులచే ముగ్గురు బందిపోట్ల చంపివేత

హైదరాబాద్, జులై 22: మెదక్ జిల్లా ముడిమానిక్ గ్రామంలో సాయుధులైన ఒక దోపిడి గ్రాండ్ల ముఠాకు, గ్రామీణులకూ మధ్య జరిగిన పోరాటంలో ముగ్గురు నేరస్తులు ప్రాణాలు కోల్పోయారు.

ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి ఆలస్యంగా అందిన సమాచారాన్ని అనుసరించి ఈ పోరాటం గత ఆదివారం నాటి రాత్రి జరిగింది.

ఆయుధాలు ధరించిన ఆరుగురు బందిపోటు దొంగలు కాగడాలు పట్టుకుని గ్రామాలలో ప్రవేశించి ఒక దుకాణాన్ని లూటీ చేశారు. ఇది గమనించిన గ్రామీణులు దాదాపు 200 మంది గంపుగా చేరి నేరస్తులను అటకాయించారు. నేరస్తులు కత్తులు తుపాకులతో గాలిలోకి కాల్పులు జరిపారు. అంతటికీ గ్రామీణులు ఆగక పోవటంలో వారు వలాయనం చిత్తగించారు. ఈ ఘర్షణలో ముగ్గురు నేరస్తులు మరణించగా మిగిలిన ముగ్గురూ పారిపోయారు.

### ఆగస్టు 15 లోగా మిగులు భూముల ప్రకటన: కాంగ్రెస్ వారికి బారువా ఆదేశం

న్యూఢిల్లీ, జులై 22: పార్టీలోనూ, ప్రభుత్వం లోనూ ముఖ్య పదవులలో వున్న కాంగ్రెస్‌వారందరూ తమ తమ భూకమతాల వివరాలను ఆగస్టు 15 లోగా ప్రకటించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బారువా ఆదేశించారు.

రాష్ట్ర చట్టాల క్రింద యిలాంటి ప్రకటనలు యిదివరకే చేసినవారు వాటి ప్రతులను ఏ. ఐ. సి. సి. కార్యాలయానికి పంపాలనీ, ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై పార్టీ స్థాయిలో తీవ్ర చర్య తీసుకో బడగలదనీ ఆయన హెచ్చరించారు.

కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఎం. పి. లు, రెజిస్టేటర్లు, ఏ. ఐ. సి. సి., పి. సి. సి. సభ్యులు, జిల్లాపార్టీ కార్యవర్గ సభ్యులు, జిల్లా పరిషత్, మున్సిపల్ అధ్యక్షులు, రాష్ట్ర ఎపెక్స్ సహకార సంస్థల అధ్యక్షులు, ఈ ఆదేశాలక్రిందికి వస్తారు.

ఇలాంటి పదవుల్లో వున్న కాంగ్రెస్ వారు దేశం మొత్తం మీద దాదాపు పది వేలమంది వుంటారని అంచనా వేయబడింది.

### న్యూయార్కు కాటన్

| | |
|---|---|
| న్యూయార్క్, జులై 22:— | |
| క్లోసింగు | 49.20 |
| క్లోజింగు | 48.85 |

ఆగస్టు 1 విడుదల!

నాకు స్వాతంత్రం వచ్చింది

ఈస్ట్‌మన్ కలర్

నిర్మాత: ఎం. ప్రభాకరరెడ్డి

స్క్రీన్‌ప్లే దర్శకత్వం: లక్ష్మీదీపక్

నవయుగ

## గంటల పంచాంగం

శ్రీ రాక్షస నం ఆషాఢ శుద్ధ పూర్ణిమ. 1975 జూలై 23 బుధవారం. శుద్ధ పూర్ణిమ ప 10—58 ఉత్తరాషాఢ,సా 6—16, వర్జ్యం రా.10—37ల 12—21ఖ

1975 జూలై 24 గురువారం. బహుళ పాడ్యమి ప 12—21 శ్రవణం రా 8—23 వర్జ్యం రా.12—48ల, 2—34ఖ

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన నపరాధ యప్రియంబు తమనంబునకగు దానొరులకు నవి సేయకునికి పరాయణము పరమధర్మప్రథమలక్షణం.

(మహాభారతము)

శ్రీ రాక్షస నం ఆషాఢశుద్ధ పూర్ణిమ. బుధవారం.


## గ్రామీణ బాంకులు

దేశంలో 14 వాణిజ్య బాంకులను ఆరేళ్ళనాడు జాతీయంచేశారు. రిజర్వు బాంక్ ప్రకటన ప్రకారం ఈ ఆరేళ్ళలోను ఇదివరకు వసతి లేని ప్రాంతాలలో బాంకోల్ల బ్రాంచీలు ఏభై శాతం పెరిగాయి. బాంకుల డిపాజిట్లు, అప్పులుగా ఇచ్చిన మొత్తాలు కూడా బాగా పెరిగాయి. కాని అప్పుగా ఇచ్చిన మొత్తాలలో వ్యవసాయ రంగానికి ఇచ్చిన మొత్తం పెరుగుదల 1969 జూన్‌లో రు 188 కోట్లు (5.2 శాతం) నుంచి 1975 ఏప్రిల్‌నాటికి రు 767 కోట్లు (8.9శాతం)గా పెరిగింది వ్యవసాయరంగానికి ఇచ్చిన ఈ సహాయం చాలదని, ఇది హర్షదాయకం కాదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం కలకత్తాలోను, రిజర్వు బాంక్ గవర్నరు శ్రీ ఎన్. సి. సేన్ గుప్తా మద్రాసులోను గట్టిగా విమర్శించారు ఇచ్చే అప్పుల విషయంలోనే కాదు, కస్టమర్స్ సర్వీసు (ఖాతాదార్లకు సేవ)లో వారిద్దరూ తీవ్రమైన అసంతృప్తిని ప్రకటించారు.

బాంకుల సిబ్బందికి చాలా ఎక్కువ వేతనాలు చెల్లిస్తున్నప్పటికీ బాంకులు ఖాతాదారులకు సేవ చేస్తున్న తీరు నానాటికీ దిగనాసిల్లుతున్నదని రిజర్వు బాంక్ గవర్నరు వ్యాఖ్యానించగా, 'గ్రామాలలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునికన్న అక్కడి జాతీయ బాంక్‌లో పనిచేసే బంట్రోతు జీతం అధికంగా వుంటున్నందున, అక్కడి ప్రజలకు, బాంక్ సిబ్బందికి మధ్య సరైన అనుగాహన లేకపోవచ్చు సంఘపరంగా విభేదాలు తలెత్తవచ్చు' అని మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం హెచ్చరించారు. ప్రజల దృష్టిలో బాంకుల విలువ పెంచడానికి, చిన్న రైతులను, గ్రామాలలోని చేతివృత్తులవారిని వడ్డీవ్యాపారులవద్దనుంచి విముక్తి చేయడానికి ఇప్పుడు కొత్త ఆలోచనలు జరుగుతూ వున్నాయి. సహకార సంస్థలవల్ల, జాతీయ బాంకుల వల్ల గ్రామీణ బలహీన వర్గాలకు పూర్తి సహాయం జరగడానికి గ్రామీణ బాంకుల పేరుతో కొత్త సరపతి సంస్థలఏర్పాటుకు నిర్ణయం జరిగింది. ఈ సంస్థలు నిర్వహించే సిబ్బందిని ప్రత్యేక పద్ధతిలో ఎన్నిక చేస్తారు. సహకార సంస్థలకు, వ్యవసాయ సేవా సంఘాలకు కొత్తగా నెలకొల్పబడుతున్న గ్రామీణబాంకులకు వుండవలసిన సంబంధాలను గురించి ప్రత్యేకమైన యోచనలు జరుగుతూ వున్నట్లు మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు. జాతీయ బాంకోల్లు తమకు వచ్చే మొత్తం వడ్డీలో సగం శాతాన్ని, వెనకబడిన ప్రాంతాలలోనాలుగు శాతం వడ్డీతో పెట్టుబడి పెట్టవలసి వుందని, ఇది గిట్టుబాటు అయిన సద్ధతి కాకపోయినా, నిరుపేదలకు కూడా తక్కువ వడ్డీకి బాంకుల నుంచి అప్పులు లభిస్తాయని, ప్రజల దృష్టిలో బాంకుల విలువ పెరగడానికి ఇలా చేయడం అవసరమని రిజర్వు బాంక్ గవర్నరు సూచించారు. బాంకులు అప్పులు మంజూరు చేయడంలో "ఆస్తి"ని కాక ఉత్పాదక శక్తికి సంబంధించిన నైపుణ్యం వున్నవారికి "వ్యక్తిగత మైన" హామీ, లేదా చేతిలో నిల్వవున్న సరుకులు, పంటలు హామీ తీసుకునే ఏర్పాటు కావాలని బలహీన వర్గాల ప్రతినిధుల సభలలో పదే పదే కోరడం జరుగుతూవుంది. ఈ పద్ధతులలో గ్రామీణ బాంకులను నెలకొల్పి, పటిష్టంగా నడిపినప్పుడు, ప్రధాని 20 సూత్రాల కార్యక్రమం కింద గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా అక్కడి బలహీన వర్గాలలో ఆర్థికమైన మార్పులు, అభివృద్ధి ఆశించిన దానికంటే హెచ్చుగా రాగలవని విశ్వసించేవారు చాలామంది వున్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీ బి. కామ్ (పార్ట్ 2) పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, జూలై 22 : ఉస్మానియా యూనివర్సిటీ మే, జూన్ నెలల్లో నిర్వహించిన బి.కామ్ (పార్ట్ 2) పరీక్షా ఫలితాలు 'టోల్ ఫ్రీ నంబరు' ద్వారా తెలిసి ప్రకటించినట్లు వివరాలు :—

### ఫస్ట్ డివిజన్

నెం. 56526—శ్రీ బి. ముత్యంస్వామి కుమారుడు ఎం. చంద్రశేఖర్ (బద్రుకా కాలేజి)

నెం. 58714—శ్రీ సి. ఆర్. నారాయణన్ కుమార్తె లలితా నారాయణన్ (సెంట్ ఫ్రాన్సిస్ కాలేజ్)

57748 58922 53267 54471 51962 54861 58697 56548 58706 54925 54807 58713 56588 56607 53025 53922 54363.

### సెకండ్ డివిజన్

51013 118 65 256 57 61 70 79 82 84 481 85 505 35 605 65 739 74 87 894 951 53 56 64 65 67 70 73 52016 54 85 91 100 03 10 284 397 406 08 29 31 41 547 613 16 38 743 80 838 59 60 62 908 11 45 58 65 96 97 53063 179 88 252 53 55 63 82 301 44 70 76 79 97 99 473 520 694 714 19 831 53 914 25 41 54 75 54100 341 62 74 407 18 32 59 72 74 75 98 561 71 607 72 91 97 801 05 11 21 28 50 55 56 950 54 63 64 68 71 86 55020 30 43 45 92 93 105 36 37 61 67 204 05 08 09 15 17 18 38 303 419 86 543 56081 83 87 92 95 101 04 07 08 09 11 14 24 60 61 72 262 68 84 380 404 73 87 88 80 81 92 94 617 20 21 89 209 11 51 65 73 86 93 503 11 12 29 31 40 27 28 35 37 776 77 78 89 302 11 13 27 41 42 46 60 63 66 72 85 87 92 79 89 91 805 31 35 36 54 58 61 73 74 75 76 78 94 98 609 11 12 27 37 40 41 42 84 92 95 98 96 97 418 21 23 34 51 60 709 13 27 32 57 67 905 13 14 94 95 98 80 97 98 512 17 32 673 78 81 82 90 92 96 833 53009 24 53 60 65 94 91 96 709 11 34 38 50 63 81 919 41 42 47 52 113 20 21 22 84 85 86 51 59 60 62 63 65 67 80 57008 09 65 158 62 222 87 270 381 82 400 25 30 91 94 95 97 811 20 21 31 34 44 66 343 77 99 57 75 506 09 17 25 51 28 29 32 37 38 39 44 45 401 17 35 76 500 18 23 65 75 89 630 37 703 61 72 73 74 909 10 19 44 58 683 732 44 45 49 830 34 35 68 917 23 26 28 30 33 86 94 58008 09 53 57 61 69 78 79 81 86 32 37 43 72 4050 81 90 17 33 63 94 95 110 29 806 07 08 09 13 14 15 93 97 304 34 73 54417 31 34 52 60 61 65 73 75 25 33 35 86 88 98 921 28 29 33 46 70 500 03 85 92 233 60 63 78 82 35 83 58065 112 53 67 04 06 15 78 630 82 87 89 94 98 306 13 42 48 72 84 226 61 73 80 91 92 94 794 802 12 15 18 412 20 34 41 46 515 18 92 310 40 444 45 78 27 41 49 63 914 17 20 23 27 29 54 60 72 78 82 552 97 671 72 73 74 75 22 23 24 26 27 28 39 46 87 678 83 92 93 719 76 77 79 80 81 82 84 85 48 52 53 55 56 57 58 60 28 31 35 42 43 45 46 47 88 89 90 94 95 96 99 62 70 75 78 92 55012 89 98 805 16 21 25 30 700 01 02 03 04 05 07 13 15 18 19 21 29 42 46 36 38 40 41 53 72 76 77 08 10 11 12 15 16 17 18 54 90 98 99 110 21 23 79 95 907 11 13 19 29 36 85 91 92 96 97 813 27 32 44 46 47 68 69 38 49 50 52 59006 11 13 15 17 20 29 50 56 58 62 70 73 74 75 85 93 203 17 31 45. 66 59001 03 05. 07 11 12 25 45 54 89 91 92 306 14 17 32 77 81 92 403 11 91 99 501 02 59 65 93 95 96 600 61 67 705 09 13 16 41 45 46 47 96 99 842 64 65 71 72 73 88 950 70 56084 85 86 90 91 93 96 98 102 05 06 10 15 16 17 20 22 25 28 30 32 64 65 71 77 252 53 54 55 93 302 08 27 39 45 73 74 75 77 86 95 453 55 57 58 60 61 64 84 85 91 97 98 504 21 22 26 39 43 47 54 55 56 59 62 77 78 79 84 86 91 93 97 99 608 30 42 54 704 19 23 28 33 35 38 42 56 84 86 87 94 906 18 39 60 92 57000 13 30 188

### పాసయిన విద్యార్థులు

51006 66 73 78 84 136 37 41 47 48 54 83 207 09 17 32 49 87 88 90 340 62 64 66 471 72 76 99 506 07 09 11 22 29 31 32 40 44 46 650 721 25 27 28 29 30 31 38 44 45 49 51 53 59 62 63 65 66 72 76 80 82 83 84 93 803 61 81 901 17 52 54 55 57 58 59 60 66 68 69 72 74 75 76 77 79 94 97 52005 19 28 34 51 62 63 64 66 67 79 81 84 97 77 102 04 05 06 07 08 19 97 235 46 85 88 331 38 43 47 49 54 55 59 80 445 500 08 15 18 19 49 94 96 97 98 502 15 17 43 57 60 08 10 18 21 23 72 93 53008 11 26 28 33 36 14 26 28 54 56 39 41 45 47 59 73 83 84 85 51 60 75 82 86 87 90 53101 84 86 604 06 02 03 05 08 10 45 78 79 81 14 16 23 25 72 73 75 76 77 735 37 41 46 78 80 94 97 47 50 52 56 53203 06 19 46 57 61 67 69 70 47 48 54 58 62 71 98 802 04 53305 08 39 45 05 53 56 59 63 46 53 63 71 88 66 70 73 77 80 89 90 53424 26 82 97 904 05 27 29 32 35 36 08 09 10 12 16 38 44 47 48 53 24 27 61 63 78 56 58 69 71 72 83 92 95 52006 74 82 83 85 08 15 23 24 27 86 92 93 99 29 55 57 58 60 801 06 08 09 10 15 17 19 34 43 45 49 564 56 61 64 65 66 67 68 69 71 73 74 75 77 86 89 90 91 94 55900 03 04 12 80 82 90 92 99 109 11 13 17 20 23 40 41 48 233 36 38 45 59 62 63 64 66 67 69 70 82 89 90 94 98 304 05 10 19 21 22 24 30 34 35 39 46 48 50 69 89 92 405 07 10 15 40 47 81 82 84 94 96 97 507 09 11 12 21 24 26 31 35 42 43 46 50 52 71 72 73 74 79 87 88 89 91 95 99 600 01 02 04 07 08 10 12 14 15 18 19 23 29 30 32 33 34 36 46 51 52 74 730 22 32 35 36 37 72 74 81 84 85 86 92 93 99 801 06 08 09 10 15 17 19 34 43 45 49 564 56 61 64 65 66 67 68 69 71 73 74 75 77 86 89 90 91 94 55900 03 04 12 15 17 43 57 60 72 93 53008 11 14 26 28 54 56 59 73 83 84 85 86 87 90 53101 02 03 05 08 10 14 16 23 25 72 73 75 76 77 78 80 94 97 53203 06 19 46 47 48 54 58 62 53305 08 39 45 46 53 63 71 88 89 90 53424 26 27 29 32 35 36 38 44 47 48 53 56 58 69 71 72 74 82 83 85 86 87 89 90 92 53502 03 04 05 10 12 13 14 21 22 23 24 26 41 48 50 52 50 52 54 55 57 59 66 67 69 72 73 74 76 79 80 84 85 87 88 90 93 99 53600 42 52 58 70 98 53706 11 12 13 15 17 21 23 29 53 53806 22 23 29 32 33 36 37 51 54 58 64 66 69 71 87 88 53912 13 21 24 31 34 46 51 69 81 93 94 97 54014 15 20 31 38 39 41 47 63 69 72 77 86 87 88 92 98 99 301 08 15 17 19 21 23 24 29 31 32 38 44 45 46 48 67 70 83 401 08 19 26 57 69 76 78 79 84 85 54502 16 27 53 63 67 72 75 85 96 99 54601 20 23 34 36 65 75 85 86 54701 02 04 45 57 93 95 96 54803 09 10 14 16 25 26 37 42 43 46 47 48 51 53 62 85 92 54916 18 30 31 32 33 35 36 37 40 41 43 45 51 61 67 69 73 74 76 81 82 83 48 49 52 53 60 56 61 64 65 66 67 68 69 71

# ఆలయ భూముల భవితవ్యం: మంత్రివర్గ ఉపసంఘం సమాలోచన

(ఆంధ్రపత్రిక విలేకరి)

హైదరాబాదు, జూలై 22: దేవాలయాల భూముల భవితవ్యాన్ని గూర్చి ప్రభుత్వం ఏమి చేయాలనే విషయాన్ని చర్చించి మంత్రివర్గానికి సిఫారసు చేయడానికి మంత్రివర్గ ఉపసంఘం నిన్న సాయంత్రం సచివాలయంలో ప్రాథమిక సమాలోచనలు చేసినది.

మంత్రివర్గ ఉపసంఘంలో దేవాదాయ శాఖ మంత్రి రాజా శ్రీ సాగి సూర్యనారాయణరాజు, రెవిన్యూ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి, వైద్య శాఖ మంత్రి శ్రీ కోదాటి రాజమల్లు, మత్స్య మంత్రి శ్రీ ఇబ్రహీం ఆలీ అన్సారీ వున్నారు. రెవెన్యూ శాఖ కార్యదర్శి శ్రీ మందరేశన్ దేవాదాయ శాఖ కమీషనరు శ్రీ కె. పురుషోత్తం నాయుడు ప్రభృతులు హాజరైనారు.

రాష్ట్రంలో 30 వేల దాకా దేవాలయాలు వున్నవి వాటికి 3 లక్షల 42 వేల ఎకరాల భూమి వున్నది. వాటికి కవుళ వల్ల దాదాపు సాలీనా రెండున్నర కోట్ల రూపాయలు ఆదాయం వస్తోంది. ఈ ఆలయాలపై ఏటా 11 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది అవిగాక తిరుమల, తిరుపతి దేవస్థానంలో నెలకి పదికోట్ల రూపాయలు పైగా ఆదాయం, ఖర్చు జరుగుతోంది.

కమ్యూనిస్టు ప్రభుత్వం వున్న కేరళలో దున్నేవారికి దేవాలయాల భూమిని ఉచితంగా ఇచ్చేశారు. కర్ణాటకలో రెండు కుటుంబ కమతాలు వుంటారు. తమిళనాడులో భూమిని గరిష్ఠ పరిమితి పెట్టేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏమి చేయాలి అనే ప్రశ్న వచ్చినది. పట్టణాలో భాగీగా వున్న భూములను పేదల పేరిట కొందరు దురాక్రమణ చేశారని ఫిర్యాదులు వచ్చినవి. వాటిని బాగు చేయించడానికి ప్రభుత్వం గట్టి చర్యకు పూనుకుంటున్నదని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు దేవాలయాల భూములు ముట్టుకోరాదనే వారు ఉన్నారు. దేవాలయాల భూములు దూరంగా వున్నవి కొన్ని వున్నవి. గిట్టుబాటు లేనివి వున్నవి మంచి సారవంతమైనవి వున్నవి మంచి భూములు కూడా దేవుడివి అమ్మి వేయడం మంచిది కాదనే అభిప్రాయం ఒకటి ఉన్నది గుళ్లకు దూరంగా వున్నవి, లాభసాటి గానివి అమ్మాలని ఆలోచన ప్రబలంగా వున్నది కొనుక్కునే వారికి ప్రభుత్వమే పై భూమి తనఖాబాంకు అప్పు ఇస్తే రైతు పాలం కొనుక్కుంటే అలా అమ్మడం ద్వారా దాదాపు రెండు వందల కోట రూపాయలు ఆదాయం రావచ్చునని, దానిపై వడ్డీ కోట్ల దాకా వస్తే యే లాగదనని ఒక అంచనా వున్నది. దేవుళ్ల భూములు అన్నీ అమ్మరాదని లాభసాటిని కానివి అమ్మి వేయమని ఇదివరకే ఉత్తరువు వున్నది గనుక అవి ఇప్పుడు చేయవచ్చని కొందరు అంటున్నారు దేవుళ్లకు కొత్తగా భూములివ్వడం మాని వున్నవి లాక్కోవడం క్షేమం గాదని, అలాంటి ఉద్యమంలో సంబంధం పెట్టుకోరాదనే వారూ ఉన్నారు. జమీందారీలు రద్దయినాక పూర్వ జమీందార్ ఆధీనంలో వుండిన దేవాలయాలు 'పాడో అంటే ఓ' అనే స్థితిలో ఉన్నవి. ఇప్పుడు ఉన్న భూములు పూర్తిగా లాగేస్తే ధూప దీపనైవేద్యాలు కరువై దేవుళ్లకు అగ్రహం వచ్చి పాలకులైన— తద్వారా ప్రజలు పైన ఈతి బాధల ద్వారా దాన్ని ప్రదర్శిస్తారనే అభిప్రాయం కొంతమంది ప్రజల్లో ఉన్నది. దున్నేవాడికి దేవుడి భూమి అలుసా చెట్టేయ మనకపోతే తాము అభ్యుదయవాదులమనీ, అభివృద్ధి నిరోధకులని అభ్యుదయవాదుల మనుకునేవారు అంటూరని కొందరు జంకులున్నట్టుల కనిపిస్తున్నది.

ఏది ఏమైనా మంత్రివర్గ ఉపసంఘం ప్రజాభిప్రాయాన్ని అభ్యుదయవాదులకు, సంప్రదాయజ్ఞులను దేశ హితాన్ని, దేవాలయాల శ్రేయస్సును దృష్టిలో పుంచుకొని మంచి చెడులు చర్చించి సరియైన నిర్ణయం చేయవలసి వుంటుందని ప్రజలు ఆశిస్తున్నారు

## మంత్రి శ్రీమతి లక్ష్మీదేవి పర్యటన

హైదరాబాదు, జూలై 22: స్త్రీ, శిశు సంక్షేమశాఖామంత్రి శ్రీమతి ఎస్. లక్ష్మీదేవి 24 న గుంటూరు విజయవాడలో పర్యటించి 26 న ఒంగోలు, 27 న నెల్లూరు, 28 న గూడూరు, 29, 30 తేదీల్లో చిత్తూరు, 31 న అల్లగడ్డ కార్యక్రమాల్లో పాల్గొని రాజధాని నగరానికి తిరిగి వస్తారు

# గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు అమలు

## పంచాయతీరాజ్ సిబ్బంది సమన్వయ సంఘం తోడ్పాటు

(ఆంధ్రపత్రిక విలేకరి)

హైదరాబాదు, జూలై 22: ఆంధ్రప్రదేశ్ గ్రామాభివృద్ధి అధికారుల సంఘం, పంచాయతీ కార్యనిర్వహణాధికారుల సంఘం, పంచాయతీ మినిస్టీరియల్ ఉద్యోగుల, సంఘాలకు చెందిన సమన్వయ సంఘం మొన్న ఇక్కడ శ్రీ ఎం. అనంతరాములు అధ్యక్షతన జరిగింది.

ప్రధానమంత్రి ప్రకటించిన 20 సూత్రాల కార్యక్రమానికి ఈ సమావేశం పూర్తి మద్దతు తెలుపుతూ తీర్మానించింది. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నాయకత్వం కింద ప్రధానమంత్రికి మద్దతును ప్రకటించారు. గ్రామీణ ప్రజల అభివృద్ధికి చేపడుతున్న ఆర్థిక సాంఘిక కార్యక్రమాల అమలులో పూర్తి సహకారాన్ని అందజేయాలని నిర్ణయిస్తూ తీర్మానించారు.

శ్రీ అనంతరాములు పంచాయతీరాజ్ శాఖామంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాసుసహకారాన్నికోరి, తీర్మానాల నకళ్లను అందచేశారు.

## మల్లెపల్లిలో 149 పట్టాల పంపిణీ

సంగారెడ్డి, జూలై 21: మల్లెపల్లి గ్రామంలో భూమిలేని 149 మంది పేదలకు జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ ఎస్.ఎస్. హరిహరన్ పట్టాలు పంచిపెట్టారు.

(ఎ. ఎస్. ఎస్.)

# నగర వార్తలు

## మైసమ్మగుడి ఉద్ధరణ సంఘం

వంజాగుట్టలో మైసమ్మ గుడి అభివృద్ధికి శ్రీ వై. గోపాలరెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగిన సమావేశంలో శ్రీ కె. డి. నరసింహ అధ్యక్షులుగా ఒక సంఘం ఏర్పాటైనది. సంఘ ఉపాధ్యక్షులుగా శ్రీ కె. వెంకయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీ వై. గోపాల్, సంయుక్త కార్యదర్శిగా శ్రీ కె. నరసింహ, వ్యవసాయ కార్యదర్శిగా శ్రీ ఎ. భాగయ్య, కోశాధికారిగా శ్రీ వై. గోవింద్ ఎన్నికైనారు.

సర్వశ్రీ వై. వి. గోపాల్, ఎ. రాజయ్య, ఎస్. నరసింహ, కె. బాలయ్య, కె. కృష్ణ, ఎ. శాయన్న, చెలిమల బాలయ్య, ఎం. రాములు, కోమలయ్య ఉద్ధరణ సంఘ సభ్యులుగా ఎన్నికైనారు.

## జ్యోతిష శాస్త్రజ్ఞుల సమావేశం

జ్యోతిషశాస్త్ర అధ్యయనానికి, శాస్త్ర పరిశోధనకు ఒక కేంద్రాన్ని స్థాపించాలని ఇక్కడ ఇటీవల జరిగిన జ్యోతిష శాస్త్రజ్ఞుల సమావేశం తీర్మానించింది.

జంటనగరాల్లో జ్యోతిష శాస్త్రజ్ఞులతో ఒక సంఘాన్ని ఏర్పరచడానికి నియమ నిబంధనలను తయారు చెయ్యడానికి 20 మంది సభ్యులతో ఒక ఆడ్‌హాక్ కార్యవర్గాన్ని నియమించారు.

కన్వీనరు శ్రీ దివాకరుని వెంకటసుబ్బారావు మాట్లాడుతూ జ్యోతిష శాస్త్రంలో పరిశోధన అవసరాన్ని వ్యక్తం చేశారు.

## ఆంధ్రవిష్ణు కావ్యావిష్కరణ

ఈ మహాసభల సందర్భంలోనే సుప్రసిద్ధ కవి శ్రీ వేదుగంటి నర్సింహాచార్యులు రచించిన "ఆంధ్రవిష్ణువు" కావ్యమును మంత్రి శ్రీ నర్సారెడ్డి ఆవిష్కరించారు. శ్రీ తిరుమల శ్రీనివాసాచార్యులు కావ్యమును పరిచయం చేస్తూ వేదుగంటి వారు నిద్రత్కృపు అనియు వారి ప్రతిభావైభవం "ఆంధ్ర విష్ణు" కావ్యమున బహుముఖముగా భాసించిన దనియు సాధారణముగా ప్రకటించారు.

శ్రీ వి. పి. రామనాచార్యులు శ్రీ వేదుగంటి నర్సింహాచార్యులు ప్రతిభాసంపన్నులైన గొప్ప కవులని కొనియాడుతూ, వారిని ప్రపంచ తెలుగు మహాసభల సందర్భమున సన్మానించకపోవడం విచారకరమని అన్నారు.

సన్మానపత్రాన్ని ముద్రింపు చేసిన సరస్వతీ ఆండ్ కంపెనీవారు కవిని మాతన వస్త్రములో సన్మానించారు.

## ఉచితబోధన తరగతులు

హ్యూమానిటేరియన్ కోచింగ్ ఇనిస్టిట్యూట్‌వారు 7 వ తరగతి, ఇంజినీరింగ్ డిప్లొమా పరీక్షలకు ఉచితబోధన ఏర్పాటు చేశారు. ఈ అవకాశమును వినియోగించుకొన దలచినవారు ప్రిన్సిపాల్‌ను సాయంత్రము గం 7—30 వి. ల నుండి గం. 9.00 వరకు కలుసికొనగలరు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సంప్రదించగలరు.

కుమారి సుశీల ఎస్. దేవా 'సూరదాసు ఆర్ వుండేర్ ఏక్ అధ్యయన్' అనే పరిశోధనా వ్యాసం వ్రాసినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు డాక్టరేట్ పట్టాన్నిచ్చారు.

## సంస్కృత తరగతులు

తారనాకా మహిళా సమాజంలో 23 ఉదయం 9—15 గంటలకు సంస్కృత తరగతులకు, దేవాదాయ శాఖ మంత్రి శ్రీ రాజా సాగి సూర్యనారాయణ రాజు ప్రారంభోత్సవం చేస్తారు.

## తిలక్ జయంతి

లోకమాన్య బాలగంగాధర తిలక్ 119 వ జయంతి 23 మధ్యాహ్నం 1—30 గంటలకు రాష్ట్రసమాచార కేంద్రంలో జరుగుతుంది.

## గురుపూజ

